జూలై 1 నుంచి సెయిలింగ్ పోటీలు

టీ షర్ట్‌ను ఆవిష్కరించిన ఐజీ ఏవీ రంగనాథ్

సిటీబ్యూరో, జూన్ 28 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను చాటేలా జాతీయ స్థాయి సెయిలింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (ఈవీడీఎం) కమిషనర్, ఐజీ ఏవీ రంగనాథ్ తెలిపారు. వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి వారం రోజులపాటు నిర్వహించనున్న సెయిలింగ్ వీక్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరు కావాలని కోరుతూ బుద్ధభవన్‌లోని ఆయన కార్యాలయంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పసునూరి భాస్కర్, గమన్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ నందకిశోర్ యర్రంశెట్టి, బయాన్ కంపెనీ మార్కెటింగ్ జీఎం ముంగి గిరిధర్, ఆర్మీ మేనేజర్ కిరణ్ సారథ్యంలోని ఆర్మీ అధికారుల బృందం కలిసి రంగనాథ్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సెయిలింగ్ పోటీలకు రూపొందించిన టీ షర్ట్‌ను రంగనాథ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ సాయిరాం, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోళ్లలో వ్యర్థాలు తొలగించాలి

జూబ్లీహిల్స్,జూన్ 28: వర్షాలు విస్తృతంగా పడే అవకాశమున్నందున వరదనీరు సాఫీగా వెళ్లేందుకు మ్యాన్‌హోళ్లలో చెత్తను యుద్ధప్రాతిపదికన తొలగించాలని జీహెచ్ ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులైన రంగనాథ్ నగరంలో తొలిసారి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రేటర్‌లో ఉన్న 140 వాటర్ లాగింగ్ పాయింట్లపై దృష్టి పెట్టాలని.. వరద ప్రవాహాన్ని అడ్డుకునేలా ఉన్న పాయింట్ల వద్ద పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని ఆదేశించారు.

సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
శాఖ కార్యాలయం: నెం. 6-945, 1వ అంతస్తు, లక్ష్మీ తులసీ రెసిడెన్సీ, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500 072, ఫోన్: 040-2316 2224 / 2316 3334.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1) మరియు అనుబంధం IVతో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులలో తెలిపిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు. రుణగ్రహీత(లు) బకాయి మొత్తాన్ని పూర్తిగా తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత, SARFAESI యాక్ట్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్ (8) నిబంధన గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, వ్యయం మరియు ఇతర చార్జీలు మొ.గు ఏవైనా వాటితోపాటు దిగువ తెలిపిన మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

క్ర. సం.	ఫైల్ నం.లు	రుణగ్రహీత & సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు/ప్రచురణ తేదీ	నోటీసు మొత్తం	స్వాధీనత తేదీ	మొత్తం బకాయి
1	65501160	శ్రీ సుబ్రమణ్యం రాజు తోటకూర (రుణగ్రహీత), ప్లాట్ నం. 123/పి, న్యూ భవానీ నగర్, కృష్ణ థియేటర్ దగ్గర, దమ్మాయిగూడ, హైదరాబాద్-500082. శ్రీమతి దయ తోటకూర (సహ-రుణగ్రహీత)	04 ఏప్రిల్ 2024	రూ. 10,24,576/-	27 జూన్ 2024	రూ. 10,54,843/-
2	65501180		04 ఏప్రిల్ 2024	రూ. 2,02,917/-	27 జూన్ 2024	రూ. 2,28,626/-

ఆస్తి షెడ్యూల్: రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, గ్రామ పంచాయతీ దమ్మాయిగూడ, దమ్మాయిగూడ H/o. నాగారం గ్రామం వద్ద గల సర్వే నం. 588, 589, 597 & 606లోని 339 చ.గజాలు లేదా 283, 401 చ.మీటర్ల విస్తీర్ణం (గ్రౌండ్ ఫ్లోర్‌లో 1336.30 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో కలిపి), నం. 123 గల ప్లాట్ పై రెసిడెన్షియల్ ఇండిపెండెంట్ ఇల్లు యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: 25 వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం.121, తూర్పు : ప్లాట్ నం. 124, పశ్చిమం : పొరుగువారి భూమి. ఇది SRO శామీర్‌పేట్, డాక్యుమెంట్స్ నం. 4183/2005 & 19/2014లో మరింత పూర్తిగా మరియు క్షుణ్ణంగా వివరించబడినది.

తేదీ: 27.06.2024

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై..

గుల్బర్గాకు తీసుకెళ్లి లైంగిక దాడి..
యువకుడిని అరెస్ట్ చేసి..
రిమాండ్‌కు తరలించిన పోలీసులు

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శంకర్

హిమాయత్‌నగర్,జూన్ 28: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన బాలికను మభ్యపెట్టి లైంగిక దాడికి పాల్పడిన ఓ యువకుడిని నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం నారాయణగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్, అడ్మిన్ ఎస్సై నరేశ్‌కుమార్‌తో కలిసి సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. బొగ్గులకుంటకు చెందిన బాలిక(14) హైదర్‌గూడలోని ఓ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నది. ఆగాపురాకు చెందిన షేక్ అర్బాస్(23) బైక్ మెకానిక్. కొద్ది రోజుల కిందట ఇన్‌స్టాగ్రామ్‌లో షేక్ అర్బాస్‌కు బాధిత బాలికతో పరిచయం ఏర్పడింది. నిత్యం బాలికతో ఆ యువకుడు చాటింగ్ చేస్తున్నాడు. ఆ తర్వాత ప్రేమిస్తున్నానంటూ బాలిక వెంటపడుతూ వేధించాడు. ఈ నెల 24న బాలిక స్కూల్‌కు వెళ్తున్నట్లు కుటుంబసభ్యులకు చెప్పి.. ఇంట్లో నుంచి బయటకు వచ్చింది. తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని స్కూల్ సమీపంలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా.. బాలిక ఓ యువకుడి బైక్‌పై వెళ్లినట్లు గుర్తించారు. దీంతో ఆ బైక్ నంబర్ ఆధారంగా షేక్ అర్బాస్ తీసుకువెళ్లినట్లు పోలీసులు నిర్ధారించి, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టి.. గుల్బర్గాలో ఉన్నట్టు గుర్తించారు. కేసు నమోదు చేశారన్న విషయం తెలుసుకున్న నిందితుడు షేక్ అర్బాస్ భయంతో బాలికను నగరానికి తీసుకొచ్చి, తిరిగి అతడు పారిపోయేందుకు నాంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు నాంపల్లిలో షేక్ అర్బాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చేసిన నేరాన్ని అతడు అంగీకరించాడు. బాలికను పోలీసులు భరోసా సెంటర్‌కు తరలించి, వాంగ్మూలం రికార్డు చేయగా.. గుల్బర్గాలోని ఓ లాడ్జీకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిపింది. పోక్సో చట్టం కింద అతడిపై కేసు నమోదు చేశారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై నరేశ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్యాబ్ సిటీకి ఆర్టీసీ బస్సు

గ్రేటర్ హైదరాబాద్ ఈడీ వెల్లడి

సిటీబ్యూరో:సికింద్రాబాద్ నుంచి మహేశ్వరంలోని ఫ్యాబ్ సిటీకి కొత్త రూట్ 90/253టీ బస్సు సేవలు ప్రారంభించినట్టు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సికింద్రాబాద్ నుంచి మొదటి బస్సు ఉదయం 6 గంటలకు, చివరి బస్సు 7.45గంటలకు, ఫ్యాబ్ సిటీ నుంచి మొదటి బస్సు 7.40గంటలకు, చివరి బస్సు 9.35 గంటలకు ఉంటుందని తెలిపారు.

కాండూట్‌పై సిమెంట్ టైల్స్ తొలిగింపు

నమస్తే ఎఫెక్ట్

పుప్పాలగూడలో కాండూట్‌పై వెలిసిన టైల్స్‌ను తొలగిస్తున్న జలమండలి సిబ్బంది

మణికొండ, జూన్ 28: గండిపేట కాండూట్‌పై అక్రమ వ్యాపార కేంద్రాలు, నిర్మాణాలకు ఏర్పాటు చేసుకున్న అక్రమ రహదారులపై శుక్రవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'కుచించుకుపోతున్న గండిపేట కాండూట్' అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై జలమండలి ఉన్నతాధికారులు స్పందించారు. గండిపేట డీజీఎం నరహరి నేతృత్వంతో పుప్పాలగూడ సమీపంలో ఓ నిర్మాణ సంస్థ అక్రమంగా నిర్మించిన రహదారిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. అయితే, ముందుగా రహదారిపై వేసిన టైల్స్‌ను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తుండగా.. సదరు నిర్మాణదారులు తామే స్వయంగా తొలగిస్తామని చెప్పారని, రెండు రోజుల్లో తొలగించని పక్షంలో తామే స్వయంగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని డీజీఎం నరహరి తెలిపారు. సదరు నిర్మాణ రంగ సంస్థ మొండిగా వ్యవహరిస్తున్నదని, తాము గతంలోనూ కాండూట్‌పై రాకపోకలకు అనుమతులు ఉండవని నోటీసులు జారీ చేశామని గుర్తు చేశారు. వితండవాదంగా వ్యవహరిస్తూ రాత్రిపూట నిర్మించారని పేర్కొన్నారు. నిర్దేశించిన సమయంలోపు కాండూట్‌పై రహదారులను నిలిపివేయకుంటే తామే స్వయంగా రంగంలోకి దిగి తొలగిస్తామన్నారు. అదేవిధంగా.. కాండూట్‌పై వెలిసిన వ్యాపార కేంద్రాలను సైతం తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నమస్తే తెలంగాణ కథనంపై మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల్లో ప్రజల నుంచి విశేష స్పందన రావడం విశేషం.

నల్ల బ్యాడ్జీలతో విధులు

జేటీసీపై దాడిని ఖండించిన ఉద్యోగ సంఘాలు
ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేత
దాడిని ఖండించిన కమిషనర్.. చర్యలు తీసుకుంటామని హామీ
మధ్యాహ్నం నుంచి పెన్‌డౌన్ నిలిపివేసి విధుల్లోకి అధికారులు

సిటీబ్యూరో, జూన్ 28(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ సి.రమేశ్‌పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం ఆర్టీఏ కార్యాలయాలన్నింటిలోనూ ఉద్యోగులు పెన్‌డౌన్ నిరసన చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ అధికారులు, సిబ్బంది అంతా ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి తరలొచ్చి.. జేటీసీకి మద్దతుగా పెన్‌డౌన్‌లో పాల్గొన్నారు. దాడికి పాల్పడిన ఆటోరిక్షా సంఘం కన్వీనర్ అమానుల్లాఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రవాణా శాఖ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కమిషనర్ సైతం దాడిని ఖండించారు. పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పెన్‌డౌన్ నిలిపివేసి విధుల్లో చేరాలని కోరారు. దీనిపై ఉద్యోగులు సానుకూలంగా స్పందించి మధ్యాహ్నం నుంచి విధుల్లో చేరారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కొనసాగించారు. కాగా, ఈ నిరసనలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ టెక్నికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. రవీందర్‌కుమార్, గ్రూప్ -1 ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్‌గౌడ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎ.ఎం.హుస్సేనీ (ముజీబ్), తెలంగాణ గెజిటెట్ ఆఫీసర్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ సత్య నారాయణ, నాన్ టెక్నికల్ అసోసియేషన్, తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్, తెలంగాణ లాస్ట్ గ్రేడ్ ఎంప్లాయీస్ యూనియన్ తదితర సంఘాలు పాల్గొన్నాయి.

కేసీఆర్‌ను కలిసిన జక్కుల

నాంపల్లి కోర్టులు, జూన్ 28 (నమస్తే తెలంగాణ): భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర లీగల్ సెల్ సభ్యుడు, న్యాయవాది జక్కుల లక్ష్మణ్ శుక్రవారం ఎర్రవల్లిలోని నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఇటీవల బీఆర్ఎస్ నేతలపై నమోదైన కేసుల్లో సత్ఫలితాలు సాధించడంతో కేసీఆర్ అభినందించారని, పార్టీకి మరింతగా సేవలందిస్తానని లక్ష్మణ్ పేర్కొన్నారు.

జూలై 15 నుంచి ఓటు నిరాకరణ ఉద్యమం

నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని

రవీంద్రభారతి, జూన్ 28: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదని, ఇది రెడ్ల నిరంకుశ పాలన అని, బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ ఆవిర్భవించిందని ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రంట్ చైర్మన్ నారగోని మాట్లాడుతూ.. రాష్ట్రంలో బహుజనుల రాజ్యం రావాలని, అన్ని కులాలు అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహించి, పరిపాలనలో భాగస్వామ్యం అనే నినాదంతో ముందుకెళ్తామన్నారు. ఓటు నిరాకరణ ఉద్యమాన్ని జూలై 15 నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫ్రంట్ వైస్ చైర్మన్ సలీం బాషా, ఎం.సూర్యనారాయణ, కన్వీనర్లు ఎం.నర్సయ్య, బాలాజీ నాయక్, కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జువైనల్ హోంను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

సైదాబాద్, జూన్ 28 : సైదాబాద్‌లోని బాలుర సదనాలను (జువైనల్ హోం) శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, జువైనల్ వెల్ఫేర్ డైరెక్టర్ కాంతి వెస్లీ సందర్శించారు. ఈ సందర్భంగా వీధి బాలుర సదనం, బాలుర పరిశీలక సదనాల్లోని పాఠశాల, వంట గదులు, ఆర్చరీ అకాడమీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చరీలో శిక్షణ పొందుతున్న చిన్నారుల ప్రతిభను చూసి అభినందించారు. జువైనల్ హోం డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మిర్జా అలీబేగ్, చర్వాక్, బాలుర సదనాల పర్యవేక్షణాధికారులు నాగేశ్వరరావు, అష్జల్ షా అలీ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడుల పేరుతో కుచ్చుటోపీ

రూ.2కోట్ల వరకు వసూలు
బిచాణా ఎత్తేసిన జిటో కన్సల్టెన్సీ
నిందితుడిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు

సిటీబ్యూరో, జూన్ 28 (నమస్తే తెలంగాణ): తమ కంపెనీలో పెట్టుబడి పెడితే.. అతి తక్కువ సమయంలోనే ఎక్కువ రాబడి ఇస్తామంటూ అమాయక ప్రజలను నమ్మించి మోసగించిన ఓ వ్యక్తిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు ఉత్తరప్రదేశ్‌లో అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. ఏపీకి చెందిన బీఎన్.సతీశ్, అవలకొండప్ప వెంకటచలపతి కలిసి 2015లో 'జిటో కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రై.లి..' పేరుతో ఒక కంపెనీని బెంగళూరులో రిజిస్టర్ చేయించారు. ఆ తరువాత నగరంలోని గడిరాజు రాజేంద్రప్రసాద్ రాజు, గడిరాజు గురుప్రసాద్ రాజు, పాశం వెంకటప్రసాద్, బైరెడ్డి జ్యోతితో కలిసి కేపీహెచ్‌బీలో జిటో కన్సల్టెన్సీ శాఖను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఒక వెబ్‌సైట్‌ను రూపొందించి, ఆ వెబ్‌సైట్ ద్వారా డిపాజిట్లు సేకరించారు. తమ కంపెనీలో కనీసం మూడు నెలల పాటు పెట్టుబడి పెట్టిన వారికి ఆశించిన మేర రాబడి ఉంటుందని, 3 నెలల పాటు పెట్టుబడి పెడితే పెట్టిన డబ్బుపై 1:1, సంవత్సర కాలం పాటు పెట్టుబడులు పెడితే 1:4 చొప్పున రాబడి చెల్లిస్తామంటూ నమ్మించారు.

దీనికి ఆకర్షితులైన దాదాపు 200 మంది బాధితులు దాదాపు రూ.2 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టారు. దీనికి ప్రతిగా బాధితులకు వారు పెట్టిన పెట్టుబడికి సమాన విలువ చేసే ఎక్స్- కాయిన్స్‌ను నిందితులు అందజేశారు. అయితే, రోజురోజుకూ ఎక్స్-కాయిన్ విలువలో హెచ్చుతగ్గులు నెలకొనడంతో పెట్టుబడిదారులు తమ డిపాజిట్లను తిరిగి ఇచ్చేయాలని కోరేందుకు యత్నించగా.. సదరు కంపెనీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కార్యాలయం వద్దకు వెళ్లి చూడగా.. అప్పటికే నిందితులు బిచాణా ఎత్తేసినట్లు తెలిసింది. దీంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితుడు ఉత్తరప్రదేశ్‌లో ఉన్నట్లు గుర్తించారు. కేసు విచారణలో భాగంగా పోలీసుల బృందం ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు వెళ్లి గడిరాజు గురుప్రసాద్ రాజును అరెస్టు చేశారు. సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు ఈ కేసును ఈఓడబ్ల్యూ డీసీపీ ప్రసాద్ పర్యవేక్షణలో ఏసీపీ దర్యాప్తు చేస్తున్నారు.

పుస్తకాలు ఇవ్వలేదా..?

అధికారులను ప్రశ్నించిన కలెక్టర్
విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ డీఈఓ, ఐఓఎస్‌లకు షోకాజ్ నోటీసులు

సిటీబ్యూరో, జూన్ 28(నమస్తే తెలంగాణ): గోల్కొండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం ఇంకా అందకపోవడంపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన డిప్యూటీ డీఈఓ రమణ రాజు, డిప్యూటీ ఐఓఎస్ మక్బుల్ అహ్మద్, హెచ్ఎం వాజిద్ హుస్మికి శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గోల్కొండ ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు చాలా వరకు యూనిఫాం ధరించలేదు. గమనించిన కలెక్టర్.. వారిని అడగగా తమకు యూనిఫాం ఇంకా ఇవ్వలేదని చెప్పారు. దీంతో కలెక్టర్ వారిపై చర్యలు తీసుకున్నారు.

బాలికతో అసభ్య ప్రవర్తన.. యువకుడిపై కేసు నమోదు

బేగంపేట, జూన్ 28: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ యువకుడిపై బేగంపేట పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బేగంపేట ప్రాంతానికి చెందిన బాలిక (12) గురువారం మధ్యాహ్నం సమీపంలో ఉన్న బంధువుల ఇంటికి ఆడుకునేందుకు వెళ్లింది. సమీప బంధువైన ఓ యువకుడు(18) బాలికను బలవంతం చేసి అసభ్యంగా ప్రవర్తించాడు. పైగా వీడియోలు కూడా తీశాడు. ఈ విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పగా.. వారు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సమగ్ర రవాణా ప్రణాళికపై హెచ్ఎండీఏ అధ్యయనం

సిటీబ్యూరో, జూన్ 28(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహానగరంలో రోజు రోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్‌తో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చర్యలు చేపట్టింది. పట్టణీకరణ శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో యునిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఉమ్టా) పర్యవేక్షణలో దానికి ప్రజా రవాణా వ్యవస్థలు ఎలా ఉండాలనే అంశంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం మొదలైంది. ఇందుకు ప్రైవేటు కన్సల్టెన్సీ సంస్థ అధ్యయనం చేస్తోందని ఉమ్టా మేనేజింగ్ డైరెక్టర్ బి.జీవన్‌బాబు తెలిపారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా (హెచ్ఎంఏ) కోసం భవిష్యత్ రవాణా అవసరాలను తీర్చడానికి స్థిరమైన రవాణా అవసరాలు ఎలాంటివి ఉండాలన్న అంశంపై సర్వే చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావచ్చనే అంశంపై అధ్యయనం చేసి, ఆ నివేదిక ఇవ్వనున్నారని తెలిపారు. 2050ను లక్ష్యంగా చేసుకొని ఈ ప్రణాళికను రూపొందిస్తారని, ఇందులో ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థలు, ప్రజలతో కన్సల్టెన్సీ సంస్థ సర్వే చేసి తుది నివేదికను ఇస్తుందని, మూడు దశల్లో వాటిని అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు 20 ఏండ్ల జైలు శిక్ష

బేగంపేట, జూన్ 28: పోక్సో యాక్ట్ కింద రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు న్యాయస్థానం 20 ఏండ్ల జైలు శిక్ష, రూ.20వేల జరిమానా విధించినట్టు శుక్రవారం సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు తెలిపారు. సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 31 బస్టాప్ సమీపంలో 2017లో రోడ్డుపై నిలబడి ఉన్న ఓ బాలికకు నిందితుడు శ్రీధరన్ మాయమాటలు చెప్పి లాడ్జీలోకి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన హాకా భవనంలోని ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం శ్రీధరన్‌కు 20 ఏండ్ల జైలు శిక్ష విధించినట్టు మార్కెట్ పోలీసులు తెలిపారు.

రిమాండ్ ఖైదీ మృతిపై విచారణ

సిటీబ్యూరో, జూన్ 28 (నమస్తే తెలంగాణ): రిమాండ్ ఖైదీ దేవగత్ కిషన్ మృతిపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్టు హైదరాబాద్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కె.జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13న కిషన్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేస్తున్నట్టు తెలిపారు. కిషన్ సంబంధీకులు, స్నేహితులు, పరిచయస్తులు ఎవరైనా ఉంటే వారు శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కలెక్టరేట్‌లోని ఎస్ఈఏ కార్యాలయంలో హాజరై మృతికి సంబంధించిన వివరాలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★ మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్